ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ రామకృష్ణ బాధ్యతల స్వీకరణ

కలువకుంట రామకృష్ణ

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 8: జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ కలువకుంట రామకృష్ణను నియమిస్తూ ఉన్నత విద్యాశాఖ కమిషనర్ దేవసేన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ప్రొఫెసర్ రామకృష్ణ మంగళవారం కళాశాలలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజయ్య, డాక్టర్ టీ శ్రీనివాస్, డాక్టర్ వీ శ్రీనివాస్, డాక్టర్ కరుణాకర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఉమారాణి, నాగరాజు పాల్గొన్నారు. ప్రొఫెసర్ రామకృష్ణకు టీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కే సురేందర్‌రెడ్డి, జిల్లా బాధ్యులు ఏ శ్రీనివాస్, జీ శ్రీనివాస్‌రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, పీ నితిన్, టీ రాజయ్య, కళాశాల స్టాఫ్ సెక్రటరీ ఎం శ్రీనివాస్‌రెడ్డి, కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ వై సత్యనారాయణ, డాక్టర్ టీ ప్రమోద్‌కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు చేయాలి

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్
- ఎల్‌ఎండీ వద్ద ఏర్పాట్ల పరిశీలన

ఎల్‌ఎండీ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కమలాకర్, మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, అక్టోబర్ 8: కరీంనగర్‌లో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఎల్‌ఎండీ వద్ద సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను నగర మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి మంగళవారం రాత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ, ముఖ్యంగా డ్యామ్‌లో లెవల్ పూర్తిస్థాయిలో ఉండడంతో రాత్రివేళలో పూర్తి స్థాయిలో లైటింగ్ తోపాటు బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. బతుకమ్మ నిమజ్జనానికి తరలివచ్చే మహిళల కోసం మంచినీటి సదుపాయాలను కల్పించాలన్నారు. ఇక్కడ కమిషనర్ చాహత్ భాజ్‌పాయ్, తదితరులు ఉన్నారు.

హుజూరాబాద్‌లో ఎక్స్‌ప్రెస్ బస్టాండ్!

- నేషనల్ హైవే దృష్ట్యా కొత్తది నిర్మాణం
- ప్రణాళికలు రూపొందిస్తున్న ఆర్టీసీ

ప్రస్తుతం హుజూరాబాద్‌లోని బస్టాండ్

హుజూరాబాద్, అక్టోబర్ 8: హుజూరాబాద్‌లో వ్యాపార, వాణిజ్య సముదాయాలను దృష్టిలో పెట్టుకొని పట్టణం వెలుపలి నుంచి నేషనల్ హైవేను మళ్లించింది. ఇప్పుడున్న బస్టాండ్‌కు జాతీయ రహదారి కిలోమీటర్ దూరంనుంచి పోతుంది. ఈ క్రమంలో ప్రయాణికుల సౌకర్యార్థం హుజూరాబాద్‌లో కొత్త బస్టాండ్ నిర్మాణం చేసే ఆలోచనలో టీజీ ఆర్టీసీ ఉన్నది. ఇందుకోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిసింది.

కొత్త బస్టాండ్ ఎందుకంటే!

అతి ఎక్కువ రద్దీ ఉండే బస్టాండ్లలో హుజూరాబాద్ ఒకటి. ఈ బస్టాండ్‌కు నిత్యం 25 డిపోలకు చెందిన 140బస్సులు ప్రతిరోజూ 395ట్రిప్పులు వేస్తుంటాయి. ఇప్పుడున్న బస్టాండ్ పట్టణ నడిబొడ్డున ఉన్నది. ఆర్డినరీ బస్సులు కాకుండా మిగతా వి ఎక్కడ ఆగాలి? జాతీయ రహదారి వెంబడి ఎక్స్‌ప్రెస్, డీలక్స్, లగ్జరీ బస్సులు ఎక్కడ రోడ్డు దిగాలి? ఎక్కడ రోడ్డుపైకి ఎక్కాలి? ఒకవేళ ఎక్స్‌ప్రెస్, డీలక్స్, లగ్జరీ బస్సులు ప్రస్తుతం ఉన్న బస్టాండ్‌కు వచ్చి పోవాలంటే ప్రస్తుత సమయం కంటే ఎక్కువ పడుతుంది. ఈ క్రమంలో టీజీ ఆర్టీసీ కొత్త బస్టాండ్ నిర్మించనున్నట్లు తెలిసింది.

స్వచ్ఛతాహీ సేవా

జమ్మికుంట, అక్టోబర్ 8: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు హాజరయ్యారు. ఇక్కడ కౌన్సిలర్ రాము, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, అష్టమాజిస్ట్ జలేందర్, సూపరింటెండెంట్ శ్రీకాంత్‌రెడ్డి, సూపర్‌వైజర్ మోహన్‌రెడ్డి, హెచ్‌వో మహేశ్, సిబ్బంది ఉన్నారు.

తపాలాశాఖ వారోత్సవాలు

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 8: పట్టణంలోని హెడ్ పోస్టాఫీస్‌లో తపాలా శాఖ వారోత్సవాలు నిర్వహించారు. ఈ నెల 7 నుంచి 11వరకు దేశవ్యాప్తంగా జాతీయ ఫిలాటెలీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు హుజూరాబాద్ అసిస్టెంట్ సూపరిండెంట్ ఏ మోహన్, పోస్ట్‌మాస్టర్ పీ అమర్నాథ్‌రెడ్డి రెడ్డి తెలిపారు.

మేయర్‌పై అట్రాసిటీ కేసు

రాంనగర్ అక్టోబర్ 8: కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్‌రావుపై కోర్టు ఆదేశాల మేరకు టూ టౌన్ పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కార్పొరేటర్ మెండి శ్రీలత తన డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని అడిగేందుకు వెళ్తే కులంపేరుతో దూషించాడని కోర్టును ఆశ్రయించింది. శ్రీలత ఫిర్యాదుపై విచారణ జరిపిన కోర్టు కేసు నమోదు చేసి నివేదిక ఇవ్వాలని టూ టౌన్ పోలీసులను ఆదేశించింది. ఈ మేరకు పోలీసులు మేయర్‌పై కేసు నమోదు చేశారు.

వృత్తివిద్య ఇంటర్న్‌షిప్

వీణవంక, అక్టోబర్ 8: మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు వృత్తి విద్య ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ఒకేషనల్ ట్రైనర్ లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని శ్వేత హోటల్‌ను సందర్శించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ మొయిజ్‌బేగ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All
VEHICLE FOR SALE
★MARUTHI BREZZA zxi BSVI-2023 Model. Vehicle No: TS23G2321, Contact: INDUSIND Bank. Cell: 99593 45748. NTK-000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

కొత్తపల్లి: ఆసిఫ్‌నగర్ ఎస్సీ కాలనీలో బతుకమ్మతో వస్తున్న ఎమ్మెల్యే గంగుల

కొత్తపల్లి: బతుకమ్మను తీసుకువస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ రెడ్డవేని మధు-సుప్రియ దంపతులు

కరీంనగర్ రూరల్: బొమ్మకల్ గ్రామ పంచాయతీ సమీపంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కొత్తపల్లి: బతుకమ్మలతో మాజీ ఎంపీపీ శ్రీలత మహేశ్

మానకొండూర్: బతుకమ్మ ఆడుతున్న జీవీఆర్ కుటుంబ సభ్యులు

రామరామ రామ ఉయ్యాలో ..

కరీంనగర్ రూరల్: బొమ్మకల్ హనుమాన్ టెంపుల్ సమీపంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

- పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు
- సంబురంగా ఆడిపాడిన ఆడబిడ్డలు

మానకొండూర్/మానకొండూర్ రూరల్/కరీంనగర్ రూరల్/కొత్తపల్లి, అక్టోబర్ 8: జిల్లాలోని పలు గ్రామాల్లో మంగళవారం ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకొన్నారు. ఉదయం నుంచే తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం వేళలో ఆలయాలు, ప్రధాన చౌరస్తాలో పెట్టారు. రామరామ రామఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో.. అంటూ ఆడబిడ్డలు సంబురంగా ఆడిపాడారు. మహిళల పాటలు.. చిన్నారుల కోలాటాలు ఆకట్టుకున్నాయి. తర్వాత సమీపంలోని చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. తర్వాత ఆడబిడ్డలు ఒకరికొకరూ వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కాగా, మానకొండూర్ మండలంలోని శ్రీనివాస్‌నగర్, రాఘవపూర్, తోటకుంటపల్లి, కరీంనగర్ మండలం బొమ్మకల్, కొత్తపల్లి మండలం ఆసీఫ్‌నగర్, ఖాజీపూర్ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబురాలు జరుపుకొన్నారు. బొమ్మకల్‌లో నిర్వహించిన వేడుకల్లో తహసీల్దార్ సీహెచ్ రాజు, సుడా చైర్మన్ కొమటిరెడ్డి సరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, కరీంనగర్ రూరల్ సీఐ ప్రదీప్‌కుమార్, కార్యదర్శి హిదాయతూల్లా, మాజీ జడ్పీటీసీ పురుమల్ల లలిత, తదితరులు పాల్గొన్నారు. అలాగే మానకొండూర్‌లోని గడిమహాల్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు నివాసం వద్ద సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లి మండలం ఆసీఫ్‌నగర్, ఖాజీపూర్‌లో నిర్వహించిన వేడుకల్లో మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేశ్‌గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ రెడ్డవేని మధుసుప్రియ దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్: బొమ్మకల్‌లో బతుకమ్మతో యువతి

బతుకమ్మలతో మహిళలు

కరీంనగర్ రూరల్: బొమ్మకల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

మానకొండూర్ రూరల్: శ్రీనివాస్‌నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కొత్తపల్లి: ఆసీఫ్‌నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు

కరీంనగర్ రూరల్: బతుకమ్మలతో బొమ్మకల్ మాజీ సర్పంచ్ దంపతులు

చెరువులో బతుకమ్మలు నిమజ్జనం చేస్తున్న యువకులు

నేటి 'చలో కరీంనగర్' విజయవంతం చేయండి

హుజూరాబాద్‌టౌన్/ సైదాపూర్ (హుజూరాబాద్ టౌన్), అక్టోబర్8: జిల్లా కేంద్రంలో బుధవారం చేపట్టే 'చలో కరీంనగర్' నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రామచంద్రం మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం హుజూరాబాద్ బుడగజంగాల కాలనీ, సైదాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చట్టం చేసే వరకు రాష్ట్రంలో ఎలాంటి ఉద్యోగాలు భర్తీ చేయవద్దని డిమాండ్ చేస్తూ బుధవారం కరీంనగర్‌లో అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు మాదిగ లంతా నల్ల జెండాలతో నిరసన ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మారేపల్లి శ్రీనివాస్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, డాక్టర్ తడికమల్ల శేఖర్, బేడబుడగ జంగాల నాయకులు తూర్పాటి రాజు, మోతే సమ్మయ్య, పురాణం సమ్మయ్య, తూర్పాటి తులసీరామ్, పర్థం రాజు, పర్థం అనిల్ పాల్గొన్నారు. అలాగే సైదాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్. పెరికపల్లి మాజీ ఎంపీటీసీ కిష్టయ్య. గాదెపాక కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బత్తుల లక్ష్మినారాయణ, మాజీ ఎంపీటీసీలు మట్టెల రవీందర్, కొయ్యడ కొమురయ్య, బొడిగ ఆనంద్, తిరుపతి ప్రవీణ్, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

వర్గీకరణ చేయకుండా ఉద్యోగాలా?

తిమ్మాపూర్, అక్టోబర్ 8: ఎస్సీ వర్గీకరణ చేయకుండా ప్రభుత్వం ఉద్యోగాలు ప్రకటించడాన్ని నిరసిస్తూ బుధవారం జిల్లా కేంద్రంలో కోర్టు చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టనున్నట్లు సమితి జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కన్నం నర్సయ్య, అలువాల సంపత్, పారునంది జలపతి, మురళీ, మహేశ్ పాల్గొన్నారు.

పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

రామడుగు: నర్సింగరావు చెరువులో బతుకమ్మఘాట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర, అక్టోబర్ 8: దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా మహిళలు, ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని గ్రామాల్లో ఏర్పాట్లు చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంతోపాటు మధురానగర్‌లో బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామస్తుల కోరిక మేరకు మధురానగర్‌లో బతుకమ్మ ఘాట్‌ను ఏర్పాటు చేస్తామని హామీఇచ్చారు. బతుకమ్మ ఘాట్ ఏర్పాటుకు స్థలాన్ని సేకరించాలని ఎంపీడీవో జనార్దన్‌రెడ్డికి సూచించారు. ఇక్కడ ఏఎంసీ చైర్‌పర్సన్ జాగిరపు రజితాశ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ తోట కరుణాకర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు సత్తు కనకయ్య, దాతు అంజి, దుబ్బాజి బుచ్చయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రోమాల రమేశ్, బూరుగు గంగన్న, పాడాల రాజన్న, గంగాధర సుదర్శన్, పెంచాల చందు ఉన్నారు.

రామడుగు, అక్టోబర్8: మండల కేంద్రంలోని నర్సింగరావు చెరువులో బతుకమ్మ ఘాట్‌ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. తర్వాత ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ గోపాల్‌రావుపేట ఏంఏసీ చైర్‌పర్సన్ బొమ్మరవేని తిరుమల, ఎంపీవో శ్రవణ్‌కుమార్, కార్యదర్శి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో నిబంధనలు పాటించాలి

కలెక్టరేట్, అక్టోబర్ 8: ఎమ్మెల్సీ ఎన్నికల కోసం రూపొందిస్తున్న ఓటరు జాబితాలో నిబంధనలు పాటించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి పీ సుదర్శన్‌రెడ్డి అధికారులకు సూచించారు. కలెక్టర్, ఉన్నతాధికారులతో కలిసి మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పట్టభద్రులు, ఓటరు జాబితాలో పేరున్న ఉపాధ్యాయులు ఫారం 19 ప్రకారం, పట్టభద్రులు ఫారం 18 ప్రకారం నూతనంగా దరఖాస్తులను నవంబర్ 6లోపు అందజేయాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ తహసీల్ లేదా ఆర్డీవో కార్యాలయాల్లో మాన్యువల్‌గా లేదా వెబ్‌సైట్‌లో (ceotelangana.nic.in) దరఖాస్తు చేసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేశ్‌బాబు ఉన్నారు.

పూజల్లో పాల్గొన్న కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తదితరులు

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు

కమాన్‌చౌరస్తా /కరీంనగర్ రూరల్/హుజూరాబాద్ టౌన్/జమ్మికుంట/గంగాధర/చొప్పదండి, అక్టోబర్ 8: జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఆయా మండపాల వద్ద కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో పూజలు, అన్నదానాలు చేశారు. మహిళలు అమ్మవారికి కుంకుమార్చన, పూజలు చేసి, చీరె సారెలు పెట్టి.. ఓడిబియ్యం పోసి మొక్కు లు చెల్లించుకున్నారు. జిల్లా కేంద్రంలోని మహాశక్తి ఆలయంలో కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాయ్ పేయి, అడిషనల్ కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్ అమ్మవార్లను దర్శించు కున్నారు. కరీంనగర్ మండలం నగునూర్‌లోని పరివార సమేత దుర్గాభవానీ ఆలయంలో అమ్మవారు ఇంద్రాణీ అలంకరణలో ఐరావతం వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. హుజూరాబాద్‌లోని మారుతీనగర్‌లో అమ్మవారు మహాలక్ష్మీ అలంకరణలో దర్శనమిచ్చారు.

ప్రజా సంఘాలతో చర్చించాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొరివి వేణుగోపాల్

తెలంగాణచౌక్, అక్టోబర్ 8: హైడ్రా పేరుతో అక్రమ కట్టడాలను కూల్చివేయడం ద్వారా ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత చర్చించేందుకు ప్రతిపక్ష, ప్రజా సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరపాలని ప్రజా మిత్ర పొగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరవి వేణుగోపాల్ సూచించారు. నగరంలోని ప్రెస్‌భవనంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ప్రజా సంఘాలతో చర్చించి ప్రభుత్వ నిర్ణయాలను తెలియజేసి వారి అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకోవాలన్నారు.

రేపటి నుంచి మార్కెట్‌కు సెలవులు

జమ్మికుంట, అక్టోబర్ 8: వ్యవసాయ మార్కెట్‌కు గురువారం నుంచి వరుసగా నాలుగు రోజులపాటు సెలవులు ప్రకటించామని ఉన్నతశ్రేణి కార్యదర్శి రుద్రాక్షల మల్లేశం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్కెట్ సోమవారం పునఃప్రారంభం అవుతుందని, రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్‌కు తేవాలన్నారు.

కార్యవర్గం ఎన్నిక

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 8: జాతీయ సాహిత్య సాంస్కృతిక సంస్థ సభ్యులు రుద్రమ సాహితీ ప్రవంతి మహిళా చైత న్య వేదిక కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు. గౌరవాధ్యక్షురాలిగా డాక్టర్ అడువాల సుజాత, న్యాయ సలహాదారులుగా ఎర్రం రాజారెడ్డి, అధ్యక్షురాలిగా డాక్టర్ చిందం అంకారపు సునీత, ప్రధా న కార్యదర్శిగా నేరెళ్ల శోభారాణి, ఉపాధ్యక్షులుగా పుప్పాల చైతన్య, పబ్బ జ్యోతిలక్ష్మి, కోశాధికారిగా కట్టా ర్ధూన్సీరెడ్డి, ప్రచార కార్యదర్శిగా పెనుగొండ సరసిజ, సహ కార్యదర్శులుగా సిరిపురం వాణిశ్రీ, నీలగిరి అనిత, కోరుకంటి శశికిరణ్మయి, హరిప్రియ గిరిధర్‌రావు, సలహాదారులుగా రేగులపాటి విజయలక్ష్మి, నామని సుజనాదేవి, పద్మశ్రీ ఎన్నికయ్యారు. నూ తన కార్యవర్గానికి వ్యవస్థాపక అధ్యక్షుడు కిషన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

- ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో వేడుకలు
- సంబురంగా ఆడిపాడిన ఆడబిడ్డలు

శంకరపట్నం: మండల పరిషత్‌లో బతుకమ్మ సంబురాలు

ముకరంపుర: విద్యుత్ కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగులు

జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో మంగళవారం బతుకమ్మ సంబురాలు జరుపుకొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి కార్యాలయాల ఆవరణలో ఆడబిడ్డలు ఆడిపాడారు. కోలాటం ఆడుతూ.. పాటలు పాడుతూ ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబురాలు జరుపుకొన్నారు. కాలిఫోర్నియాలోని బెపరియా శాన్‌రామన్‌లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

- కమాన్‌చౌరస్తా/ కలెక్టరేట్/శంకరపట్నం/హుజూరాబాద్ టౌన్/ముకరంపుర/గన్నేరువరం, అక్టోబర్ 8

అభ్యంతరాలను పరిష్కరిస్తాం

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్8: ఓటర్ లిస్ట్‌లపై వివిధ పార్టీల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిష్కరిస్తామని ఆర్డీవో రమేశ్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆయా పార్టీల నాయకులతో ఓటర్ లిస్ట్‌పై ఆర్డీవో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇక్కడ నాయకులు ములుగు శ్రీనివాస్, తూర్పాటి రాజు, సొల్లు బాబు, కొప్పుల శంకర్, రాజేశ్, సమ్మయ్య ఉన్నారు.

వస్త్ర ప్రదర్శన సందర్శించిన కలెక్టర్

కలెక్టరేట్, అక్టోబర్ 8: దసరా, విజయదశమి పండుగల నేపథ్యంలో చేనేత, జౌళిశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన పోచంపల్లి ఇక్కత్ వస్త్రాల ప్రదర్శన, విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. పలు రకాల చీరెలను పరిశీలించి, నేతన్నల నైపుణ్యాన్ని ప్రశంసించారు. ప్రతిఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిచ్చారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు ఉన్నారు.

మహిళా వికాసానికే 'ఆరోగ్య మహిళా'

శంకరపట్నం, అక్టోబర్ 8: మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆమె సందర్శించి, మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 'శుక్రవారం సభ'లో అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే ప్రతీ మహిళతో పాటు చిన్నారులు, యుక్త వయసు బాలికలకు విటమిన్ లోప నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ ప్రోగ్రాం ఆఫీసర్ సనా జువేరియా, డీపీవో స్వామి, డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు, సీహెచ్‌వో ప్రతాప్, పీహెచ్‌సీ డాక్టర్ శ్రావణ్‌కుమార్, ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ సంధ్య, వైద్యురాలు సన, సిబ్బంది ఉన్నారు.

పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా 'పైడిపల్లి'

జమ్మికుంట, అక్టోబర్ 8: పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన పైడిపల్లి చంద్రమోహన్ ఎన్నికయ్యారు. చంద్రమోహన్ ఓడెల మండలం గుంపుల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. ఈ నెల 7, 8న హైదరాబాద్‌లో పీఆర్టీయూ 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరిగాయి. అందులో చంద్రమోహన్‌ను రాష్ట్ర నాయకుడిగా ఆ సంఘం నియమించింది.

గాగిరెడ్డిపల్లి వాసికి డీఎస్సీలో 75 ర్యాంకు


అనూష

చిగురుమామిడి, అక్టోబర్ 9: గాగిరెడ్డిపల్లికి చెందిన మంద అనూష డీఎస్సీలో 75వ ర్యాంకు సాధించి స్కూల్ అసిస్టెంట్ ఉపా ధ్యాయురాలిగా ఎంపికైంది. అనూష డీఎస్సీలో 75 ర్యాంకు పొందడంతో మాజీ సర్పంచ్ సన్నీళ్ల వెంకటేశం, హెచ్‌కోల రామచంద్రారెడ్డి, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ మంద శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

మిల్లర్ల సమస్యలపై కేంద్ర మంత్రికి వినతి

శంకరపట్నం, అక్టోబర్ 8: రా రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం కరీంనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తనుకు సురేశ్ తెలిపారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఇక్కడ రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ ఐలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ జనార్దన్, కోశాధికారి రమేశ్, ఉపాధ్యక్షుడు తిరుపతిగౌడ్,